**ప్రయాణములో ముఖ్యమైనవి** : చేతిలో 7 కిలోలు హ్యాండ్ బ్యాగ్ లో "టూత్ పేస్ట్, బ్రష్, ఒక జత బట్టలు, టవల్, కెమేరా, పాస్‌పోర్టు మాత్రమే ఉండవచ్చు" ఇంక ఎటువంటి ఇతర వస్తువులు అనుమతించబడవు. ఇతర వస్తువులు బ్యాగేజి 15 కిలోలు లగేజి లో తెచ్చుకోవలెను. పాస్‌పోర్టు, హొటల్ రూమ్ కార్డ్, మీ టెలిఫోన్ డైరీ మీ హ్యాండ్ బ్యాగ్ ఉండాలి. దీనిని ఎవరికి ఇవ్వకూడదు, ఎక్కడ క్రింద పెట్టకూడదు.

**బట్టలు** : లైట్ వెయిట్ వస్త్రాలు, షాల్ గానీ స్వెటర్ గానీ ఒకటి. యొర్దానులో దిగడానికి ప్రత్యేకమైన తెల్లబట్టలు తెచ్చుకోవలెను. మృత సముద్రములో స్నానానికి వెళ్ళేవారు ప్రత్యేకంగా ఒక జత బట్టలు తెచ్చుకోవాలి. స్త్రీలు కొన్ని పవిత్ర స్థలాలకు వెళ్తున్నప్పుడు తలమీద, మెడమీద, చేతులు కనబడకుండా స్కార్ఫ్ ఉంచుకొనవలెను.

**నగదు** : డాలర్ల రూపంలో సొంత ఖర్చులు మరియు కొనుగోలు నిమిత్తము.

**ఫుడ్** : నియమించబడిన హొటల్స్‌లో మాత్రమే చేయవలెను. బయటికి వెళ్ళి తినటం అనుమతించబడదు. మన ప్రాంతం నుండి రుచికరమైన పచ్చళ్ళు తెచ్చుకొనేవారు వాటిని లగేజి బ్యాగ్‌లో "లీక్" కాని విధంగా తెచ్చుకోవాలి.

**ఆరోగ్యం** : డయోబెటిక్ ఉన్నవారు తమకు తోడుగా ఎప్పుడు అవసరమైన మందులు, స్నాక్స్ ఉంచుకోవడం మంచిది. ఇతర మందులు అవసరమైనవారు ఇండియా నుండే తీసుకొని లగేజి బ్యాగ్‌లో ఉంచుకోవాలి. ఫేస్ మేకర్ చేయించుకున్నవారు ఖచ్చితంగా డాక్టర్ సర్టిఫికేట్ తమ హ్యాండ్ బ్యాగ్‌లో ఉంచుకొనవలెను.

విధిగా ఉ॥ 6-00 గం॥లకు నిద్ర లెగవాలి. టూర్ అంతా పవిత్ర స్థలాల్లో ఉంటాం కాబట్టి ధూమ పానం, ఆల్కహాలిక్ వ్యవహారాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. ఖచ్చితంగా గైడు చెప్పిన నియమనిబంధనలు పాటించాలి. హొటల్లో ఉన్న ఏ చిన్న వస్తువులైనా పొరపాటునైనా మన లగేజి బ్యాగులో కలవకుండా చూసుకోవాలి. మన చుట్టు స్పై కెమెరాలు అమర్చబడి ఉంటాయి. మన బ్యాగులు ఎప్పటికప్పుడు స్కానింగ్ చేయబడుతూ ఉంటాయి.

మనం ఏ ప్రాంతంలో ఉన్నామో, ఆ ప్రాంత జ్యుడిషరీకి లోబడి వుండాలి, వ్యతిరేకంగా ప్రవర్తించకూడదు. హొటల్ రూమ్ కీ పోగొట్టుకుంటే డూప్లికేట్ కీ కోసం హొటల్ నియమించిన ఖరీదు ఆ వ్యక్తులే కట్టుకోవాలి, గైడుకు సంబంధం లేదు. పొరపాటున కూడా మనది కాని వస్తువును దేనిని ముట్టుకొనకూడదు, హానికరమైన వస్తువులు ఏవీ వెంట తెచ్చుకోకూడదు.

హొటల్ రూమ్‌లో ఉంచబడిని డ్రింక్స్, సోడా, స్నాక్స్, టెలిఫోన్ వాడినట్లయితే అది మీ దగ్గర హొటల్ యాజమాన్యం వసూల్ చేస్తారు.

"వీసా వచ్చిన తర్వాత ప్రోగ్రామ్ క్యాన్సిలేషన్ జరగదు, డబ్బులు వాపస్ ఇవ్వబడవు."

**Government Employees must show NOC from concern officer @ airport.**

Church of the Cross Bible Tour to Holy Land




## ఈజిప్టు, ఇశ్రాయేల్, పాలస్తీనా, జోర్డన్ దేశాల బైబిలు అధ్యాయన పుణ్యయాత్ర.

**జాగ్రత్తలు** : సమయ పాలన ఖచ్చితంగా పాటించవలెను లేనియెడల కొన్ని స్థలాలు చూడలేని పరిస్థితి మన వలన అందరికి కలుగుతుంది. గైడు కనుసన్నల్లోనే ఉండేటట్లు నడవాలి, ఇతరు గ్రూపులతో కలువకూడదు, వాగ్వివాదాలకు తావివ్వకూడదు. బెత్లెహేములో పరిశుద్ధ వస్తువులు, కానాలో ద్రాక్షారసము అమ్మబడును. రోడ్ సైడ్ షాపింగ్ చేయకూడదు మనమే మోసపోతాం, నియమిత స్థలములో మాత్రమే షాపింగ్ చేయవలెను. డ్యూటీ ఫ్రీ వస్తువు ఎయిర్‌పోర్టులో కొనుకోవచ్చు. ద్రాక్షారసము గానీ ఒలీవనూనె గానీ ఒక వ్యక్తి 2 లీటర్లు మాత్రమే తెచ్చుకోవచ్చు. ఏ అవసరమొచ్చిన మన గైడుతో మాత్రమే చెప్పుకోవడం వలన సులువుగా సమస్య తొలగిపోతుంది.

**శిలువక్షేత్రము**

త్రివేణినగర్, బాలాపూర్ క్రాస్ రోడ్, హైదరాబాద్-79.

E- mails: revbgmanohar@churchofcross.com

**1వ రోజు** : హైదరాదబాద్ విమానాశ్రయం నుండి తెల్లవారుజామున బయలుదేరి అక్కడ నుండి షార్జా గాని దుబాయ్ గాని ఎయిర్ పోర్టులో 1 గంట స్టే. విమానం ఎక్కి మధ్యాహ్నం సమయానికి అలెగ్జాండ్రియా అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకుంటాం. బస్‌లో అలెగ్జాండ్రర్ దిగ్రేట్ నిర్మించిన అలెగ్జాండ్రియా పట్టణ పరిసరాలు చూస్తూ ఐగుప్తు ఇసుక ఎడారి మధ్యలో ప్రయాణము చేస్తూ కైరో పట్టణములో స్టార్ హెూటల్లో భోజనం బస.

కొద్ది విశ్రాంతి తరువాత బాలుడైన మోషే విడిచిపెట్టబడిన నైలునది విహారానికి వెళ్తాం. నైలునది ఒడ్డున ఉన్న చారిత్రాత్మిక ఆలయం దర్శిస్తాం. నదీ విహారంలో లగ్జరీ బోట్‌లోనే ఆ రాత్రి విందు మరియు ఐగుప్తు పట్టణ ప్రజల సాంస్కృతిక నృత్యాలు చూస్తాము. రాత్రికి హెూటల్లో భోజనం, బస.

**2వ రోజు** : 7–00 గం॥లకు అల్పాహారం, 8–00 గం॥లకు బస్ ఎక్కి ప్రపంచ 7 వింతలలో ఒకటైన పిరమిడ్స్ స్పింగ్స్, మ్యూజియం, పోప్ చర్చ్, సెయింట్ మార్క్స్ చర్చ్, బాలుడైన యేసు దాచబడిన స్థలం, మార్గంలో భోజనం చేసి ఇశ్రాయేలీయులు 40 సం॥రాలు నడిచిన మార్గాన్ని 8 గం॥ల పాటు బస్సులో ప్రయాణం చేస్తూ సీనాయి పర్వత పంక్తికి చేరుకుంటాము. మధ్యలో సూయెజ్ కెనాల్, మారా బావి, 75 ఖర్జూర చెట్లు ఉన్న ఏలీమ్ స్థలాన్ని, అమాలేకీయులతో ఇశ్రాయేలీయులు యుద్ధం గెలిచిన రెఫీదీము స్థలాన్ని దర్శిస్తాము. మార్గంలో ఎర్ర సముద్రము పాయలుగా చేయబడి ఇశ్రాయేలీయులు ఆరిన నేలపై నడిచిన స్థలం దగ్గర మన కాళ్ళు తడుపుకుంటాము. సీనాయి పర్వత హెూటల్లో భోజనం, బస.

**సీనాయి పర్వతం: రాత్రి 12 గం॥లకు సీనాయి పర్వతం ఎక్కగలిగే వారిని ఒక మార్గదర్శి సహాయంతో వారి వ్యక్తిగత ఖర్చుపై (రమారమి 30 డాలర్లు, ఒంటెపై కొంత, నడక కొంత ప్రయాణం) 10 ఆజ్ఞల కొరకు మోషే ఎక్కిన పర్వత శ్రేణి ఎక్కవచ్చు. సీనాయి పర్వత పై భాగములో 4–00 గం॥లకు సూర్యోదయము చూసుకొని, ప్రార్థించుకొని తిరిగివస్తారు.**

**3వ రోజు** : ఉ॥ 7–00 గం॥లకు అల్పాహారం, ఉ॥ 8–00 గం॥లకు బస్ ఎక్కి సీనాయి పర్వతము వద్ద అహరోను సమాధి, బంగారు దూడతో పూజించిన స్థలం గుండా ప్రయాణం చేస్తూ సిప్పోరా బావి దగ్గర చేరుకుంటాం. ప్రక్కనే ఉన్న బర్నింగ్ బుష్‌ను సందర్శించి ఆ ఆలయంలో ప్రార్థన జరుపుతాము. సీనాయి అరణ్య ప్రాంతములో ప్రయాణం చేస్తూ, దారిలో సొదొమ, గొమొఱ్ఱా పట్టణ నాశన స్థలం, లోతు భార్య యొక్క ఉప్పు స్థంబం, 1947లో ఖుమ్రాన్ గుహలలో లభించిన బైబిల్ స్క్రోల్స్ స్థలాన్ని దర్శిస్తాము. ఆ రాత్రికి యెరూషలేము లేదా బెత్లెహేము హెూటల్లో భోజనం, బస.

**4,5,6వ రోజులు :** ప్రతి ఉదయం 7–00 గం॥లకు అల్పాహారం, 8–00 గం॥లకు బస్ ఎక్కి యేసుక్రీస్తు సంచరించిన ప్రతి స్థలములో సంచరిస్తూ ఒలీవల కొండ, ఆరోహణ స్థలం, శిష్యులకు ప్రార్థన నేర్పిన స్థలం, గెత్సెమనే తోట, పనోరమ, బెతెస్థ కోనేరు, బెత్లెహేములో క్రీస్తు జన్మస్థలం, యేసుజన్మ వార్త ప్రకటించిన పొలం, యేసును సాతాను శోధించిన అరణ్య ప్రాంతం, పొట్టి జక్కయ్య మేడిచెట్టు ఎక్కిన బజారు స్థలం, కయప మందిరం, లాజరు సమాధి, పిలాతు మందిరం, సిలువ మోస్తూ క్రీస్తు నడిచిన డొలారస వీధి, సిలువను దించిన తర్వాత క్రీస్తును పరుండబెట్టిన బండ, కల్వరికొండ, గొల్గొత, సీయోను పర్వతము, క్రీస్తు చివరి పస్కా ఆచరించిన మేడగది, దావీదు సమాధి, పేతురు 3 సార్లు బొంకిన స్థలం, సొలోమోను కట్టిన దేవాలయ పునాది రాళ్లు, ఏడ్పుల గోడ ప్రాంగణం, డొం ఆఫ్ రాక్ (ఆనాటి ప్రభుత్వ పరిస్థితిని బట్టి) దేవాలయ పైభాగం చూస్తాము. యోహాను జన్మస్థలం, మరియ ఎలిజబెత్‌లు కలుసుకొన్న స్థలం, తెరువబడిన క్రీస్తు సమాధి, పునరుత్థాన తోట, మృత సముద్రములో స్నానం. కొన్ని ముఖ్యమైన స్థలాల్లో **బైబిలు అధ్యాయనం**, **ప్రభు భోజన సంస్కారము.**

**7వ రోజు :** ఉ॥ 7–00 గం॥లకు అల్పాహారం, ఉ॥ 8–00 గం॥లకు బస్ ఎక్కి యెరూషలేము నుండి బయలుదేరి ప్రాచీన కైసరయ పట్టణము, మధ్యధరా సముద్రము హైఫా నగరము, హాంగింగ్ బహాయ్ గార్డెన్స్ సందర్శిస్తాము. ప్రవక్త ఏలీయా విశ్వాస యాగము చేసిన కర్మేలు పర్వతము సందర్శిస్తాము. కానా పెండ్లి విందు జరిగిన గృహంలో దంపతులకు పునఃప్రతిష్ఠ వివాహ ప్రమాణాలు ప్రార్థన, నజరేతులో యోసేపు జన్మస్థలం, వడ్రంగి కార్ఖానా, యోసేపు మరియల నివాసగృహం, గాబ్రియేలు మరియతో మాట్లాడిన స్థలం, మరియ జన్మస్థలం. రాత్రికి నజరేతులో భోజనం, బస.

**8వ రోజు :** ఉ॥ 7–00 గం॥లకు అల్పాహారం, ఉ॥ 8–00 గం॥లకు బస్ ఎక్కి రూపాంతపు కొండకు వెళ్తాము, గలిలయ సముద్రములో పేతరు నీట మునిగిన స్థలం వరకు వెళ్ళి తిరిగి వస్తాం. మధ్యాహ్నం గలిలయ సముద్రపు ఒడ్డున పీటర్ ఫిష్‌తో బోజనం. ధన్యతల కొండ, క్రీస్తు ఐదువేల మందికి ఆహారం పంచిన తబఖా స్థలం. మగ్దలేని మరియ గ్రామము, పేతురును సేవకు పిలిచిన స్థలం, కపెర్నెహూము, క్రీస్తు ప్రసంగించిన సునగోగు, పేతురు అత్త జ్వరం పడ్డ స్థలం, యొర్దాను నదిలో నూతన బాప్తిస్మాలు, పునఃప్రతిష్ఠా బాప్తిస్మ ప్రార్థన.

**9వ రోజు :** ఉ॥ 7–00 గం॥లకు అల్పాహారం, ఉ॥ 8–00 గం॥లకు బస్ ఎక్కి జోర్డాన్ దేశ ప్రయాణం, ఎబ్బోకు రేవు దాటి మోషే జీవితంలో చివరి స్థలమైన నెబో పర్వతాన్ని సందర్శిస్తాము. ఇశ్రాయేలీయులు ఇతర గోత్రాలు నివసించిన గ్రామాలు, వాగ్దాన భూమిని దర్శించిన స్థలం, యొర్దానును దాటిన స్థలం రాత్రి భోజనం, బస.

**10వ రోజు :** అమ్మాను అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణం. అక్కడ నుండి షార్జా గాని దుబాయ్ గాని ఎయిర్ పోర్టులో 5 గం॥లు స్టే. తర్వాత హైదరాబాద్ విమానం ఎక్కి తెల్లవారు జాము 4–00 గం॥లకు శంషాబాద్ విమానాశ్రయం చేరుకుంటాం.

Rev Dr Gnana Manohar B, Church of the Cross, Hyderabad

Church of the Cross Bible Tour to Holy Land
Church of the Cross Bible Tour to Holy Land